మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 183
పేజీలు : 3

బుధవారం 28 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి


# మోగిన మున్సిపల్ నగారా

## ఎన్నికల షెడ్యూల్ అధికారికంగా విడుదల






**టీ మీడియా, జనవరి 27 , హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలతెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్?ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు.ఖ+జ ్రాతీశీవర్ం: యూజీసీ కొత్త నిబంధనలపై నిరసనలు.. అసలేం జరిగిందంటే..!ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, జనవరి 28వ తేదీ (బుధవారం) నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు.ముఖ్యమైన తేదీలు ఇవే:నామినేషన్ల ప్రారంభం: 28.01.2026 (ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 వరకు).నామినేషన్ల ముగింపు: 30.01.2026 (సాయంత్రం 5:00 గంటల వరకు).పోలింగ్ తేదీ: 11.02.2026 (ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు).ఓట్ల లెక్కింపు: 13.02.2026 (ఉదయం 8:00 గంటల నుంచి).ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలు వెల్లడిస్తారు. జి హెచ్ ఎం సి ఒకే సంస్థగా కొనసాగుతుందా లేక మూడుగా విడిపోతుందా అనేది ఫిబ్రవరి 10 తర్వాత నిర్ణయిస్తామన్నారు మంత్రి పొన్నం. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించే వారికి అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఆస్తి పన్ను బకాయిలు చెల్లిస్తేనే.. నామినేషన్? వేయడానికి అవకాశం కల్పిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# వరుసగా 9వసారి బడ్జెట్

- చరిత్ర సృష్టించనున్న నిర్మలమ్మ
- హల్వా వేడుకతో లాక్ ఇన్




**టీ మీడియా ,జనవరి 27 , ఢిల్లీ బ్యూరో :**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి చరిత్ర సృష్టించబోతున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన ఆమె వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్?ను ప్రవేశపెట్టనున్నారు. స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఒకే ప్రధానమంత్రి హయాంలో వరుసగా తొమ్మిది బడ్జెట్?లు ప్రవేశపెట్టిన తొలి ఆర్థిక మంత్రిగా ఆమె రికార్డు సొంతం చేసుకోనున్నారు. దేశ ఆర్థిక పరిస్థితులు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మధ్య ఈసాలరి బడ్జెట్?లో కీలక సంస్కరణలు ఉండనున్నాయని అంచనాలు ఉన్నాయి.2019లో ప్రధాని నరేంద్ర మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మలా సీతారామన్?ను మహిళా ఆర్థిక మంత్రిగా నియమించారు. అప్పటి నుంచి వరుసగా బడ్జెట్?లు ప్రవేశపెడుతూ వస్తున్నారు. 2024లో మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఆర్థిక శాఖ బాధ్యతలు ఆమెకే కొనసాగాయి. ఇప్పటివరకు ఆమె ఎనిమిది బడ్జెట్?లు ప్రవేశపెట్టగా, 2024 ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్ కూడా ఇందులో భాగమే.

**మొర్జారీ దేశాయ్? రికార్డుకు మరింత దగ్గరగా**

అయితే ఈసారి ప్రవేశపెట్టనున్న తొమ్మిదో బడ్జెట్?తో ఆమె మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ రికార్డుకు మరింత దగ్గరవుతారు నిర్మలా సీతారామన్?. దేశాయ్ మొత్తం 10 బడ్జెట్?లు ప్రవేశపెట్టిన రికార్డు ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. అయితే వరుసగా తొమ్మిది బడ్జెట్?లు ప్రవేశపెట్టిన ఘనత మాత్రం నిర్మలా సీతారామన్?కే దక్కనుంది.

**బడ్జెట్ చరిత్రలో ఆసక్తికరమైన విషయాలు**

మొదటి బడ్జెట్ : స్వాతంత్ర్యం తర్వాత తొలి కేంద్ర బడ్జెట్?ను 1947 నవంబర్ 26న దేశ తొలి ఆర్థిక మంత్రి ఆర్.కె. షణ్ముఖం శెట్టి ప్రవేశపెట్టారు.

**ఎక్కువ బడ్జెట్?లు ప్రవేశపెట్టిన నేత**

మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధికంగా 10 బడ్జెట్?లు ప్రవేశపెట్టారు. 1959 నుంచి 1969 మధ్య కాలంలో వివిధ ప్రభుత్వాల్లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ రికార్డు సృష్టించారు. పి.చిదంబరం తొమ్మిది సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. 1996లో మొదటిసారి బడ్జెట్ పెట్టిన ఆయన, యూపీఏ ప్రభుత్వ హయాంలో ఐదు వరుస బడ్జెట్?లు ప్రవేశపెట్టారు. 2013, 2014లో మరో రెండు బడ్జెట్?లు సమర్పించారు.ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్?లు ప్రవేశపెట్టారు. 1982 నుంచి 1984 వరకు మూడు, 2009 నుంచి 2012 వరకు ఐదు వరుస బడ్జెట్?లు సమర్పించారు. 1991 నుంచి 1995 వరకు ఐదు వరుస బడ్జెట్?లు ప్రవేశపెట్టారు. ఆర్థిక సంస్కరణలతో ఈ కాలం చరిత్రలో ప్రత్యేక స్థానం దక్కించుకుంది.

**బడ్జెట్ ప్రసంగాల రికార్డులు**

**అత్యంత పొడవైన ప్రసంగం :** 2020 ఫిబ్రవరి 1వ తేదీన నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగం రెండు గంటల 40 నిమిషాలు సాగి రికార్డు సృష్టించింది. చివరికి రెండు పేజీలు మిగిలి ఉండగానే ప్రసంగాన్ని ముగించారు.

అత్యంత చిన్న ప్రసంగం : 1977లో హీరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన మధ్యంతర బడ్జెట్ ప్రసంగం కేవలం 800 పదాలతోనే ముగిసింది.

**సమయం, తేదీ మార్పులు**

బ్రిటీష్ కాలం నుంచి సంప్రదాయంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టేవారు. లండన్ సమయానికి అనుగుణంగా ఆ విధానం కొనసాగింది. అయితే 1999లో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టే పద్ధతిని ప్రారంభించారు. అప్పటి నుంచి ఇదే సమయం కొనసాగుతోంది. 2017లో మరో కీలక మార్పు చేశారు. బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీని వల్ల ఏప్రిల్ 1 నుంచే కొత్త ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అమలు చేసే అవకాశం ఏర్పడింది. ఈసారి ఆదివారం అయినా కూడా ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు నిర్మలమ్మ.

**హల్వా వేడుక**

మరోవైపు, ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో నిర్మలా సీతారామన్? మంగళవారం హల్వా వేడుకను నిర్వహించారు. భారత్?లో ఏ మంచి కార్యక్రమం ప్రారంభించినా ముందుగా తీపి పదార్థాలు పంచడం శుభప్రదంగా భావిస్తారు. అందుకే ఏటా బడ్జెట్?కు ముందు సంప్రదాయం ప్రకారం, ఢిల్లీలోని కేంద్ర ఆర్థిక శాఖ కార్యాలయం- నార్త్ బ్లాక్?లో హల్వా వేడుక చేస్తుంటారు. బడ్జెట్ తయారీ ప్రక్రియలో పాల్గొనే అధికారులకు, సిబ్బందికి ఆ హల్వాను పంచిపెడతారు.

**బడ్జెట్ లాక్-ఇన్ పీరియడ్**


హల్వా వేడుకతో బడ్జెట్ లాక్?-ఇన్? పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బడ్జెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది – పార్లమెంట్?లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్?లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, ఇంటెలిజెన్స్ బ్యూరోల నిరంతర పర్యవేక్షణలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. అత్యవసర సమయాల్లో మాత్రం భద్రతా సిబ్బంది సమక్షంలో ఫోన్? చేసుకునే వీలు కల్పిస్తారు.

**1950 బడ్జెట్ లీక్- అందుకే ఇలా**

మొదట్లో రాష్ట్రపతి భవన్?లోనే బడ్జెట్ ప్రతులను ముద్రించేవారు. కానీ 1950లో బడ్జెట్లోని అధిక భాగం ముద్రణ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అయ్యింది. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో అప్పటి ఆర్థిక మంత్రి జాన్ మథాయ్? బడ్జెట్ సమర్పించిన కొద్ది సేపటి తర్వాత రాజీనామా చేశారు. ఆ ఘటన తరువాత బడ్జెట్ ముద్రణను – మింటో రోడ్?లోని ప్రభుత్వ ప్రెస్?కు మార్చారు. దాని తరువాత లాక్?- ఇన్? వ్యవధిని కూడా ప్రవేశపెట్టారు. వాస్తవానికి హల్వా వేడుకను కచ్చితంగా ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారో తెలియదు. కానీ దాదాపు 1950ల్లోనే ఇది ప్రారంభమైనట్లు భావిస్తున్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం

- పడగొట్టినవి నిలబెడదాం
- సీఎం చంద్రబాబు




**టీ మీడియా ,జనవరి 27 , రాయలసీమ :**

గ్లోబల్ మార్కెట్లో ఉన్న డిమాండ్?కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులను పండించేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన రంగాల అభివృద్ధిపై సమగ్ర కార్యాచరణ చేపట్టాలని సూచించారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యానరంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం తెలిపారు. ఆయా ప్రాంతాల్లో మొత్తం 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులు పండించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోని 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువులుగా అభివృద్ధి చేసేలా సమీకృత అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పూర్వోదయ నిధులను వినియోగించి సమగ్రాభివృద్ధి సాధించాలని సూచించారు. అలాగే, 10 జిల్లాల్లో 20కి పైగా పెండింగ్?లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. “పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం.. పడగొట్టినవి నిలబెడదాం” అంటూ ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టం చేశారు. ఇక, ఉద్యాన ఉత్పత్తుల సరఫరాకు అనుగుణంగా గ్రామీణ రహదారుల నెట్?వర్క్, లాజిస్టిక్స్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. ఉత్పత్తులు రైతుల వద్ద నుంచి మార్కెట్?కు సులభంగా చేరేలా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు ఆదాయం పెరిగేలా, రాష్ట్రానికి ఎగుమతుల ద్వారా ఆదాయం వచ్చేలా ఉద్యానరంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# జీతాల కోసం రూ.కోట్లలో అప్పులు

## సింగరేణి ఆర్థిక పరిస్థితిపైకేంద్రం ఆందోళన

**టీ మీడియా, జనవరి 27 , హైదరాబాద్ బ్యూరో:**

సింగరేణి సంస్థ చూపుతున్న లాభాల గణాంకాలు, ఆర్థిక పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం లోతుగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. నెల నెలా ఉద్యోగుల జీతాలకు, నిర్వహణ వ్యయాలకు చెల్లించడానికే సొమ్ములేక బ్యాంకుల నుంచి ఓవర్?డ్రాఫ్ట్? పేరిట ఒక్కో నెలలో రూ.200 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు అప్పులు తెస్తున్న ఈ సంస్థకు, రూ.వేల కోట్ల లాభాలు ఎక్కడి నుంచి వస్తున్నాయని కేంద్ర బొగ్గు శాఖ ఆరా తీసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**సింగరేణి వాటా 10 శాతం కూడా లేదు**

పదేళ్లుగా ఈ సంస్థ బయటికి చూపుతున్న ఆర్థిక గణాంకాలు, ప్రకటిస్తున్న లాభాల్లో వాస్తవాలన్నీ సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దేశంలోని అన్ని బొగ్గు కంపెనీల మొత్తం ఉత్పత్తిలో సింగరేణి వాటా 10 శాతం కూడా లేదు. పైగా కోల్? ఇండియా, మహానది కోల్?ఫీల్డ్స్? వంటి ప్రధాన కంపెనీల బొగ్గు రేటు కన్నా సింగరేణి వసూలు చేస్తున్న ధర 100 శాతం అధికంగా ఉంటోంది. ఇంత భారీగా ధరలు వసూలు చేస్తున్న సంస్థ, నెలనెలా బ్యాంకుల నుంచి రుణాలు ఎందుకు తెస్తోందని కేంద్రం ఆరా తీసినట్లు తెలుస్తోంది.

**విద్యుదుత్పత్తి సంస్థలపై ఆర్థిక భారం**

సింగరేణి నుంచి ఇంత ఎక్కువ ధరలకు బొగ్గును కొంటున్న తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల విద్యుదుత్పత్తి సంస్థలపైనా అధిక ఆర్థికభారం పడుతోందని కేంద్ర విద్యుత్?శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ అధిక ధరలతో సగటు విద్యుదుత్పత్తి వ్యయం పెరిగి అంతిమంగా ప్రజలు చెల్లిస్తున్న కరెంటు ఛార్జీలపైనే ప్రభావం పడుతోందని భావించినట్లు తెలిపింది.




**అత్యధికంగా తెలంగాణ జెన్‌కోకే**

దక్షిణాది రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలకు, ఎన్టీపీసీ ప్లాంట్లకు సింగరేణి బొగ్గు విక్రయిస్తోంది. సంబంధిత బిల్లులను మాత్రం వసూలు చేయలేకపోతోంది. ప్రస్తుతం తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకల విద్యుదుత్పత్తి సంస్థలు రూ.51,149 కోట్ల బిల్లులను సింగరేణికి బకాయి పెట్టినట్లు కేంద్రం గుర్తించింది. వీటిలో అత్యధికంగా తెలంగాణ జెన్?కో నుంచి రూ.20,952 కోట్లు, ఇదే రాష్ట్రానికి చెందిన డిస్కంల నుంచి రూ.27,379 కోట్లు సింగరేణికి పదేళ్లుగా బకాయిపడ్డాయి.

**కారణం ఇదేనా**

సింగరేణికి మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో 1,200 మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రం ఉంది. ఇక్కడ ఉత్పత్తి చేస్తున్న కరెంటు మొత్తాన్ని తెలంగాణ డిస్కంలకే విక్రయిస్తున్నా, ఈ బిల్లులను ఎందుకు వసూలు చేయడం లేదని కేంద్రం ప్రశ్నించినట్లు సమాచారం. కేంద్ర విద్యుత్?శాఖ నిబంధనల ప్రకారం కరెంటు సరఫరా చేసిన తర్వాత నెలవారీగా బిల్లును చెల్లించాలని విద్యుత్కేంద్రం నుంచి డిస్కంకు నోటీసు జారీ చేయాలి. ఇది అందుకున్న 90 రోజుల్లోగా ఏ డిస్కం అయినా తప్పనిసరిగా మొత్తం బిల్లు కట్టాల్సిందే. లేకుంటే కరెంటు ఉత్పత్తి, సరఫరా నిలిపివేసే అధికారం విద్యుత్కేంద్రానికి ఉంటుంది. కానీ, సింగరేణితో పాటు తెలంగాణ డిస్కంలు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉండటంతో కరెంటు సరఫరా నిలిపివేయకుండా కొనసాగిస్తున్నందునే డిస్కంల నుంచి రావాల్సిన బకాయిలు రూ.27,379 కోట్లకు చేరాయి.

**ఇన్ని బకాయిలుండగా నిధులెలా?**

ఇలాగే బొగ్గు కొన్న తెలంగాణ జెన్?కో కూడా రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నందునే రూ.20,952 కోట్లు చెల్లించకున్నా బొగ్గు సరఫరా నిలిపివేయలేకపోతున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. ఈ స్థాయిలో బకాయిలుంటే ఇక వ్యాపార విస్తరణకు నిధులెక్కడి నుంచి సర్దుబాటు చేస్తారని, లాభాలు ఎలా చూపిస్తున్నారని సింగరేణి అధికారులను కేంద్రం ప్రశ్నించినట్లు సమాచారం. బొగ్గు, కరెంటు ఉత్పత్తి, విక్రయాలు, బిల్లుల వసూళ్లన్నీ పక్కాగా ఉన్నట్లు రికార్డుల్లో రాస్తూ లాభాలు చూపుతున్న సింగరేణి సంస్థ అభివృద్ధి, వ్యాపార విస్తరణ, నెలనెలా జీతాలు, నిర్వహణ ఖర్చులకు అప్పులు తెస్తూ బ్యాంకులకు వడ్డీలు చెల్లిస్తోందని అధికారవర్గాలు తెలిపాయి.

# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు






**టీ మీడియా, జనవరి 27 , మధిర:**

దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో డిప్యూటీ సీఎం, తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి దివ్యాంగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాలను పంపిణీ చేశారు.డిప్యూటీ సీఎం మాట్లాడుతూచదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు.అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు.తెలంగాణ వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం మన ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని, ఉన్నత విద్య అభ్యసించే వారికి 5% రిజర్వేషన్ అందిస్తుందని, +ఉ 34 ద్వారా దివ్యాంగ ఉద్యోగస్థులకు ఎక్కడ ఉద్యోగం చేస్తే అక్కడే ప్రమోషన్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసిందని, 100 కోట్లు బడ్జెట్ కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు మంజూరు చేసిందని, దానిలో మన గౌరవ ఉప ముఖ్యమంత్రి గారి సహాయ సహకారాలు చాలా ఉన్నాయని కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, స్థానిక సీడీపీఓ బాల త్రిపుర సుందరి, కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లతో ఎన్నో ఉపయోగాలు

- కేంద్రమంత్రి శోభా కరంద్లాజే

**టీ మీడియా ,జనవరి 27 , విజయవాడ :**

కొత్త లేబర్? కోడ్?ల ద్వారా ఏ రంగంలో పని చేసే కార్మికుడైనా కనీస వేతనం పొందగలరని కేంద్ర కార్మిక, ఉపాధిశాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే అన్నారు. కార్మిక చట్టాలు, ఇతర కీలక అంశాలపై నేటి నుంచి రెండు రోజుల పాటు విజయవాడలో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిరోజు కార్యక్రమంలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి శోభా కరంద్లాజే పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక సంస్కరణలు, కొత్త కార్మిక చట్టాల అమలు విధానం, కార్మికుల సంక్షేమం, పరిశ్రమల అభివృద్ధి, కేంద్రం–రాష్ట్రాల సమన్వయంపై ఈ సదస్సులో చర్చించారు. ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఢిల్లీ, పుదుచ్చేరిలకు చెందిన కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.కొత్త లేబర్? కోడ్?లపై అవగాహన కల్పించారు. చట్టాల అమలులో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. కొత్త లేబర్? కోడ్?ల అమలులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. గతంలో ఐదేళ్లు పని చేస్తేనే గ్రాట్యుటీ వచ్చేదని, ఇప్పుడు ఫిక్స్?డ్ టర్మ్ ఉద్యోగులకు ఒక ఏడాది పూర్తయ్యాకే లభిస్తుందని అన్నారు. ప్రతి కార్మికుడికి రాతపూర్వక నియామక పత్రం ఇవ్వడం తప్పనిసరి చేశామని, దీనివల్ల ఉద్యోగ భద్రత పెరుగుతుందని విజయవాడలో నిర్వహించిన దక్షిణ భారత ప్రాంతీయ కార్మిక, ఉపాధిశాఖ ఉన్నతాధికారుల సమావేశంలో ఆమె తెలిపారు.స్విగ్గీ, జొమాటో వంటి సంస్థల్లో పని చేసే గిగ్ వర్కర్లకు తగిన గుర్తింపు ఇవ్వడంతోపాటు తొలిసారి వారికి చట్టబద్ధమైన గుర్తింపు లభిస్తుంది. వారి కోసం సామాజిక భద్రతా నిధిని ఏర్పాటు చేస్తాం. మహిళలు తమ ఆమోదంతో నైట్ షిఫ్టుల్లో కూడా పని చేయవచ్చు. పని ప్రదేశాల్లో పూర్తి భద్రత ఏర్పాట్లు ఉంటాయి. 40 ఏళ్లు దాటిన కార్మికులకు యాజమాన్యాలు ఏటా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలి. సాధారణ పని గంటల కంటే ఎక్కువ పని చేస్తే రెట్టింపు వేతనం చెల్లించేలా ఈ కొత్త లేబర్? కోడ్?లో మార్పులు చేశాం.' – శోభా కరంద్లాజే, కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ




మంత్రికార్మిక రంగం భారత రాజ్యాంగం ప్రకారం ఉమ్మడి జాబితాలో ఉన్నందున, కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా వీటిని అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని మంత్రి శోభా కరంద్లాజే కోరారు. కేంద్ర కోడ్?లకు అనుగుణంగా రాష్ట్రాలు తమ సొంత నిబంధనలను వెంటనే నోటిఫై చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఈ–శ్రమ్ ఉద్యమ్ పోర్టల్?లతో రాష్ట్ర డేటాను అనుసంధానించాలని దీనివల్ల వలస కార్మికులకు ఎక్కడైనా పథకాలు అందుతాయని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో అసంఘటిత రంగ కార్మికులు, గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కార్మిక శాఖ అధికారులకు కొత్త చట్టాలపై శిక్షణ ఇవ్వాలని, వారు ఇకపై కేవలం తనిఖీ చేసేవారు కాదని, పరిశ్రమలకు మార్గనిర్దేశం చేసే 'ఫెసిలిటేటర్లు'గా వ్యవహరించాలని అన్నారు.

**29 పాత కార్మిక చట్టాల రద్దు**

లైసెన్సులు, రిజిస్ట్రేషన్ల కోసం ఒకే చోట దరఖాస్తు చేసుకునేలా సింగిల్ విండో విధానం డిజిటల్ వ్యవస్థ ద్వారా బలోపేతం చేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 2025 నవంబర్ 21 నుంచి తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్?లను నవభారతావనికి ఓ గొప్ప వరంగా అభివర్ణించారు. కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సంస్కరణలు తీసుకొచ్చినట్లు తెలిపారు.సదస్సులో పాల్గొన్న కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్? దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, ఢిల్లీ ప్రతినిధులకు స్వాగతం పలికారు. కొత్త లేబర్? కోడ్?లు చరిత్రాత్మక సంస్కరణలుగా మారనున్నాయని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలకు స్వస్తి పలికి ఆధునిక చట్టాలకు శ్రీకారం చుట్టడం ఒక చారిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. మహిళా కార్మికుల రక్షణ, సమాన అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, ఉపాధి అవకాశాల పెంపు, పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడమే కొత్త లేబర్ కోడ్?ల ప్రధాన లక్ష్యమని వివరించారు.

**అపోహలు తొలగించేందుకు అవగాహన**

సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత పాలన ద్వారా పారదర్శకత, వేగవంతమైన సేవలు, సులభమైన కంప్లయన్స్ సాధ్యమవుతాయని మంత్రి అన్నారు. మహిళల భాగస్వామ్యం పెంపు, పని ప్రదేశాల్లో భద్రత, సమాన అవకాశాల కల్పనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కొత్త కార్మిక చట్టాల అమలుకు ఐటీ ఆధారిత డిజిటల్ సిస్టమ్స్, ఆన్?లైన్ మాడ్యూల్స్ కీలకమని చెప్పారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి వేగవంతమైన, పారదర్శకమైన గ్రీవెన్స్ రెడ్రెసల్ వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. కొత్త లేబర్ కోడ్?లపై ఉన్న అపోహలను తొలగించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు అవసరమని తెలిపారు. కార్మికులు, యజమానుల్లో నమ్మకం పెంపొందించేందుకు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.



## అటవీ శాఖలో ఇద్దరు ఉద్యోగుల తొలగింపు

**టీ మీడియా, జనవరి 27, పీకేరు :**

ఎర్రచందనం అక్రమ రవాణాలో స్మగ్లర్లు కు సహకరించిన పీకేరు రెంజ్?లోని ఇద్దరు అటవీ శాఖ ఉద్యోగులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ జిల్లా అటవీశాఖ అధికారి సాయిబాబా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ విషయాన్ని ఆశాఖ అధికారులు గోప్యంగా ఉంచారు. కాస్త ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. పీలేరు కార్యాలయంలో పని చేస్తున్న తలపుల సెక్షన్ అధికారి శ్రీనివాసన్ అలియాస్ స్వామి, ఉస్తికాయల పెంట బీట్ అధికారి రెడ్డెప్ప, అసిస్టెంట్ బీట్ అధికారి విజయభాస్కర్, నూతన కాల్వ చెక్పోస్టు అధికారి జయబ్బ 2021లో ఎర్రచందనం అక్రమ రవా ణాలో స్మగ్లర్లకు సహకరిస్తూ ఆధారాలతో అధికారులకు పట్టుబడ్డారు.ౡాశ్రీంశీ క్ష్మమ్ముం: దీజజక్ష్మీ జష్ట్రఱవట ూవశ్రీవఙశీఱ: నో అజిత్ అగర్కర్.. బీసీసీఐకి కొత్త చీఫ్ సెలెక్టర్ రేసులో మాజీ పేసర్!అప్పట్లో సస్పెండ్ అయిన వీరు పలుకుబడిని ఉపయోగించి 2022లో విధుల్లో చేరగలిగారు. ఇదే కేసుపై ప్రత్యేక పరిశోధన బృందంతో విచారణ జరిపించారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్తూరు పర్యటనకు వచ్చినప్పుడు అటవీ శాఖ అధికారులతో సమీక్షించారు. అటవీ శాఖలో ఇంటి దొంగల పని పట్టాలని అధికారులను ఆదేశించారు. ఎర్రచందనం అక్రమరవాణాలో పట్టుబడిన జయబ్బ మృతి చెందారు. ఫారెస్ట్ బీట్ అధికారి శ్రీనివాసన్ అలియాస్ స్వామి, ఏబీవో విజయ్ భాస్కర్ను విధుల నుంచి శాశ్వతంగా తొలగించినట్లు జిల్లా అధికారి ఈనెల 3వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయం బయటకు రాకుండా పీలేరు అటవీశాఖ అధికారులు గోప్యత పాటించారు. అయినా ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది.

# ప్రజా బాటలో విద్యుత్ శాఖ

**టీ మీడియా, జనవరి 27 ,పెబ్బేరు :**

పెబ్బేరు మండలంలోని వై శాఖపూర్ గ్రామంలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యుత్ శాఖ అధికారులు శాఖాపూర్ గ్రామం వచ్చారు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశానుసారం సర్పంచ్ కె ఎన్ నిఖిత ఆధ్వర్యంలో ఎస్ఈ తిరుపతి రావు ఎడి శివ శంకర్ రెడ్డి ఎ ఈ కిరణ్ కుమార్ రెడ్డి లైన్ మన్ కృష్ణయ్య (కిట్టు) స్పాట్ బిల్లర్ చిలుక అంజి ఊరిలో ప్రతి వాడ తిరిగి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని త్వరలో పరిష్కరిస్తామని వారు తెలిపారు ఎన్నికల ప్రచారంలో ప్రజలు లో వోల్టేజి సమస్య ఉందని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ డాక్టర్ కె ఎన్ నిఖిత గోవింద్ నాయుడు వార్డు మెంబర్స్ శాఖాపూర్ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారు ఈ కార్యక్రమం లో కావాలి గోవింద్ నాయుడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు ఉపసర్పంచ్ పెండెం తిరుపతి వార్డు మెంబర్స్ శివ శంకర్ బాలరాం రామకృష్ణ కడుకుంట్ల నాగేశ్వరి సంద శశికల కటికే భారతి



మరియు కడుకుంట్ల శ్రావణ్ సంద చెన్నకేశవులు మోహన్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.టీ మీడియా, జనవరి 27, పీకేరు :ఎర్రచందనం అక్రమ రవాణాలో స్మగ్లర్లు కు సహకరించిన పీకేరు రెంజ్?లోని ఇద్దరు అటవీ శాఖ ఉద్యోగులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ జిల్లా అటవీశాఖ అధికారి సాయిబాబా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ విషయాన్ని ఆశాఖ అధికారులు గోప్యంగా ఉంచారు. కాస్త ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. పీలేరు కార్యాలయంలో పని చేస్తున్న తలపుల సెక్షన్ అధికారి శ్రీనివాసన్ అలియాస్ స్వామి, ఉస్తికాయల పెంట బీట్ అధికారి రెడ్డెప్ప, అసిస్టెంట్ బీట్ అధికారి విజయభాస్కర్, నూతన కాల్వ చెక్పోస్టు అధికారి జయబ్బ 2021లో ఎర్రచందనం అక్రమ రవా ణాలో స్మగ్లర్లకు సహకరిస్తూ ఆధారాలతో అధికారులకు పట్టుబడ్డారు.ౡాశ్రీంశీ క్ష్మమ్ముం: దీజజక్ష్మీ జష్ట్రఱవట ూవశ్రీవఙశీఱ: నో అజిత్ అగర్కర్.. బీసీసీఐకి కొత్త చీఫ్ సెలెక్టర్ రేసులో మాజీ పేసర్!అప్పట్లో సస్పెండ్ అయిన వీరు పలుకుబడిని ఉపయోగించి 2022లో విధుల్లో చేరగలిగారు. ఇదే కేసుపై ప్రత్యేక పరిశోధన బృందంతో విచారణ జరిపించారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్తూరు పర్యటనకు వచ్చినప్పుడు అటవీ శాఖ అధికారులతో సమీక్షించారు. అటవీ శాఖలో ఇంటి దొంగల పని పట్టాలని అధికారులను ఆదేశించారు. ఎర్రచందనం అక్రమరవాణాలో పట్టుబడిన జయబ్బ మృతి చెందారు. ఫారెస్ట్ బీట్ అధికారి శ్రీనివాసన్ అలియాస్ స్వామి, ఏబీవో విజయ్ భాస్కర్ను విధుల నుంచి శాశ్వతంగా తొలగించినట్లు జిల్లా అధికారి ఈనెల 3వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయం బయటకు రాకుండా పీలేరు అటవీశాఖ అధికారులు గోప్యత పాటించారు. అయినా ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది.

## ఎన్నికల్లో ముదిరాజులకు ప్రాధాన్యత

- ఎమ్మెల్యేకు వినతి పత్రం

**టీ మీడియా, జనవరి 27, పెబ్బేరు :**



పెబ్బేరు మున్సిపాలిటీ లోని 50 శాతంగా వున్న ముదిరాజ్ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ నుండికూడా కౌన్సిలర్ ఎన్నికకు అవకాశాలు ఇవ్వాలని ముదిరాజ్ కుటుంబాలు వనపర్తి శాసనసభ్యులు తూడి మెగారెడ్డినిమంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు ముదిరాజులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ లో సగానికి పైగా ముదిరాజ్ వర్గశీ ఓటర్లు ఉన్నారు అందుకని జనాభా ప్రాతిపదికన వార్డు కౌన్సిలర్ సీట్ల కేటాయింపులు తమకు న్యాయం చేయాలని కోరారు ముదిరాజులు రాజకీయంగా ఎదిగేందుకు ఎమ్మెల్యే సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ పెబ్బేర్ మార్కెట్ ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి మాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ముదిరాజ్ సంగం సభ్యులు మాజీ ఎంపీటీసీ చింతకాయల కరెన్న గోల్డ్ బా లస్వామి కటికల ఆనంద్ కటికల వినోదు గోనెల కురుమూర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల కొలతలు తీసుకున్న హౌసింగ్ ఏఈ

**టీ మీడియా ,జనవరి 27 ,పెబ్బేరు :**

పెబ్బేరు మండలంలోని పాత పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం హౌసింగ్ ఏఈ లబ్దిదారుల ఇళ్ల నిర్మానాల కొలతలు తీసుకోవడానికి రావడం జరిగింది. లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు పేదవాడి పేదింటి కల నిజం చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే తూడి మేగారెడ్డికి ధన్యవాదాలు తెలపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకట్రాములు ,పాతపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయుడు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## హనుమాన్ మందిరం వార్షికోత్సవం

**టీ మీడియా జనవరి 27, టేక్మాల్ప్రతినిధి:**

మెదక్ జిల్లాటేక్మాల్ మండలంలోనిగ్రామంలో హనుమాన్ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ ఉపసర్పంచ్ మేకల కాడ శంకరయ్య మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య టెక్మల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్ నాయకులు అనిల్ వార్డు మెంబర్ భోగం వీరయ్య తలారి ఎల్లప్ప యువ నాయకులు తలారి అశోక్ నరేష్ గౌడ్ శని గారి మల్లేష్ టేక్మాల్ గ్రామ యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.



## విగ్రహానికి వెండి మీసాలు కళ్ళు అందజేత

**టీ మీడియా జనవరి ,27: టేక్మాల్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో నిగత సంవత్సరం క్రితం మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామంలో గుట్ట పైన వెలిసిన రేణుకా మాత ఆలయంలో ఉన్న జమదగ్ని పరశురామునీ విగ్రహాలకు వెండితో తయారుచేసిన మీసాలు కళ్ళు ఆలయ కమిటీకి కంకర సంగయ్య అందజేశారు. గౌడ సంఘం సభ్యులు కంకర సంగయ్యా కు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కలాలి సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షులు చిన్న నాగరాజ్ గౌడ్ ,గ్రామ పెద్దలు ఘటంగారి ఈశ్వరప్ప,గౌడ కుల పెద్దలు విట్టల్ గౌడ్, ధనుంజయ గౌడ్ ,భూపాల్ గౌడ్,పెద్ద రాజు గౌడ్, ప్రతాప్ గౌడ్,రాజేశ్వర్ గౌడ్, వినీత్ గౌడ్ ,కంకర మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సస్పెన్షన్ ఎత్తివేత

**టీ మీడియా జనవరీ 27 మంథని :**

దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల. ఇవ్వడం తొ . జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షులు చొప్పరి సదానందం. మండల అధ్యక్షుడు. దొడ్డ బాలాజీ. సస్పెండ్ ఎతివేశారు. వారు జిల్లాలపల్లి గ్రామానికి చెందిన చొప్పరి శ్రీకాంత్, చొప్పరి రవితేజ, గుర్రం సాయితేజ, అనవేన రాజేష్ మరియు ఇతర నాయకులను మండల వివిధ గ్రామాలకు చెందిన నాయకులపై ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో చేసిన సస్పెన్షన్ను గౌరవ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం ఈరోజు వారిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేసి ఈరోజు నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారని తెలియజేస్తున్నాం .

# కలవరం రేపుతున్న రోడ్డు ప్రమాదాలు

- 80 బ్లాక్‌స్పాట్స్ గుర్తింపు

**టీ మీడియా ,జనవరి 27 , విశాఖపట్నం :**

నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు కలవరం రేపుతున్నాయి. కొన్ని మార్గాల్లో ఒకే ప్రదేశంలో పదే పదే చోటు చేసుకుంటున్న ఘటనలతో ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రమాదకర మలుపులు, సరైన సూచిక బోర్డులు, తగిన కాంతి లేకపోవడం, గుంతలు, రోడ్ల ఆకృతుల్లో లోపాలు చోదకులకు శాపాలుగా మారుతున్నాయి. ఇక్కడ శాఖలు సమన్వయంగా వ్యవహరిస్తేనే చోదకుల ప్రాణాలకు రక్షణ ఉంటుంది.



**బ్లాక్‌స్పాట్స్ అంటే**

తరచూ ఒకేచోట ప్రమాదాలు జరిగే ప్రాంతాలను "బ్లాక్? స్పాట్స్?"గా గుర్తిస్తారు. వీటి సంఖ్య తగ్గించడానికి ఆర్?అండ్?బీ, ఎన్?హెచ్, రవాణా, పోలీసు, ట్రాఫిక్, స్థానిక సంస్థలు సంయుక్తంగా పని చేయాలి. జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ వీటిపై సమీక్ష నిర్వహించి నిర్ణయాలు తీసుకుని అమలు చేయాల్సి ఉంది.

**ప్రమాదాలకు నిలయాలు**

జీవీఎంసీ పరిధిలో గతంలో 80కి పైగా బ్లాక్? స్పాట్స్? ఉన్నాయి. వాటి సంఖ్యను 67కు తగ్గించారు. గాజువాక, ఎండాడ, మద్దిలపాలెం, కొమ్మాది, మధురవాడ ప్రాంతాల్లో ఎన్?హెచ్?–16పై, తెలుగుతల్లి పైవంతెన, బాజీ, ఊర్వశీ కూడళ్లలో ఎక్కువ బ్లాక్? స్పాట్స్? ఉన్నాయి. ప్రతి చోటా ఏటా కనీసం 5–6 ప్రమాదాలు జరుగుతున్నాయి.

**పరిష్కార చర్యలు కొన్నే**

పాఠశాలలు, కళాశాలల సమీపంలో 89 వేగ నిరోధకాలు ఏర్పాటు చేస్తున్నారు. 72 ఆసుపత్రుల వద్ద 100 వేగ నిరోధకాల ఏర్పాటుకు వర్క్? ఆర్డర్? మంజూరు చేశారు. 32 దేవస్థాన ప్రాంతాల్లో 66 థెర్మోప్లాస్టిక్, స్టడ్స్, రంబెల్? స్ట్రిప్స్? వంటి స్పీడ్? బ్రేకర్స్? పనులు సాగుతున్నాయి. 60 సూచిక బోర్డులు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న చోట్లలో ఏర్పాటు చేశారు. ప్రమాదకరమైన హోర్డింగ్?ల తొలగింపు జీవీఎంసీ, ఎన్?హెచ్? సంయుక్తంగా చేపట్టారు. జ్ఞానాపురం, మర్రిపాలెం కూడళ్లను రీడిజైన్? చేశారు. మారికవలస కూడలిలో రైలింగ్? ఏర్పాటు చేశారు.

**చేయాల్సినవి ఎన్నో**

కాకానినగర్, మారియెట్? కూడళ్లలో 15వ ఆర్థిక సంఘం నిధులతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇటీవల సీఐఐ సదస్సు సమయంలో వచ్చిన నిధులతో తాటిచెట్లపాలెం కూడలిలో పనులు చేపట్టారు. జూపార్కు వద్ద ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వెంకోజీపాలెం కూడలి పనులకు టెండర్లు ఖరారు చేయలేదు. ఆనందపురం కూడలి వద్ద బస్?బే తుది దశలో ఉంది. కమిషనరేట్? పరిధిలోని 20 పోలీస్? స్టేషన్ల పరిధిలో 61లోపాలను పోలీసుశాఖ గుర్తించింది. రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు, వాహనాలు ఇష్టారాజ్యంగా వెళ్లకుండా అడ్డుకునేలా కొన్ని నిర్మాణాలు చేపట్టాలని భావిస్తున్నారు. కారుషెడ్డు కూడలి, కంచరపాలెంమెట్టు, బిర్లా, షీలానగర్, కూర్మన్నపాలెం, శ్రీహరిపురం కూడళ్లలో పనులు చేపట్టాలని నిర్ణయించినా అడుగులు పడటంలేదు.

సాయంత్రం దాటాకే అధిక ప్రమాదాలు: రాష్ట్రంలో గత మూడేళ్లలో ప్రమాదాలు జరిగిన సమయాలను విశ్లేషిస్తే సాయంత్రం దాటిన తర్వాత ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించారు. మూడేళ్లలో సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల మధ్య 11,867 ప్రమాదాలు జరిగాయి. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య 9,606 ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు 5,990 ప్రమాదాలు, 9 నుంచి 12 గంటల వరకు 7,740 ప్రమాదాలు, మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య 8,318 ప్రమాదాలు జరిగాయి. అర్ధరాత్రి 12 నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు మాత్రం కొంత తక్కువగా 2,453 ప్రమాదాలు సంభవించాయి.



## టీడీపీ పార్లమెంట్ కమిటీ వర్క్‌షాప్

- సామాన్య కార్యకర్తలా సీఎం చంద్రబాబు

**టీ మీడియా ,జనవరి 27 , అమరావతి :**

4వ సారి ముఖ్యమంత్రి అయినా సామాన్య కార్యకర్తలానే సీఎం చంద్రబాబు పార్టీ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్?లో జరుగుతున్న పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్?లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. వర్క్ షాప్ జరుగుతున్న గదుల్లోకి వెళ్లిన అధినేత చివరి సీట్లో కూర్చుని శిక్షణ తరగతులను ఫాలో అయ్యారు. నూతనంగా ఎంపికైన పార్లమెంట్ అధ్యక్షులకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నిర్వహించిన శిక్షణ తరగతికి చంద్రబాబు హాజరయ్యారు.నాయకులు చెప్పేది శ్రద్ధగా విని వర్క్ షాప్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ రోజు ఉదయం నుంచి పార్టీ కార్యాలయంలోనే ఉన్న మంత్రి నారా లోకేశ్? ప్రతి గదిలోకి వెళ్లి వర్క్ షాప్?లోని అన్ని బృందాల సభ్యులతో ముచ్చటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన వర్క్ షాప్?లో సీఎంతో పాటు నారా లోకేశ్ పాల్గొన్నారు. నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ ఐడియాలజీ, క్యాడర్ మేనేజ్?మెంట్, కార్యకర్తలకు ప్రాధాన్యం వంటి అంశాలపై వర్క్ షాప్ జరిగింది. కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్రణాళికలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై జరిగిన వర్క్ షాప్?లో సీఎం పాల్గొన్నారు.ఒక్కో పార్లమెంట్ కమిటీలో 42 మంది సభ్యులు చొప్పున మొత్తం 25 పార్లమెంట్లకు కలిపి 1050 మంది వర్క్ షాప్?లో పాల్గొన్నారు. అయితే ఈ వర్క్ షాప్?లో పాల్గొన్న సీఎం పార్టీ విధానాలు, ఆలోచనలు, సిద్దాంతాలపై నాయకులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ విజయాలు, భవిష్యత్ ఆలోచనలు వివరించారు. కార్యకర్తే అధినేత అనే పార్టీ సిద్దాంతానికి కట్టుబడి అంతా పని చేయాలని నాయకులకు సూచించారు. సామాన్య కార్యకర్తగా చంద్రబాబు ఒదిగిపోయిన విధానం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని కార్యకర్తలు, నాయకులు అభిప్రాయపడ్డారు. ఇంకా ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్?లు హాజరయ్యారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అతడు గూఢచారి

- మాజీ ఎమ్మెల్సీ కవిత

**టీ మీడియా, జనవరి 27 , హైదరాబాద్ బ్యూరో:**




ఉద్యమకారులకు నాయకుడిని దూరం చేసింది మాజీ ఎంపీ సంతోశ్? కుమార్? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. గద్దర్ లాంటి నాయకుడు గేటు బయట ఉండాల్సిన పరిస్థితికి కారణం ఆయనే అని ఆరోపించారు. నిమ్స్?లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్? కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో ఎక్సైజ్? పోలీసులంటే గంజాయి సరఫరాదారులకు, స్మగ్లర్లకు భయం లేదని కవిత పేర్కొన్నారు. ఎక్సైజ్? పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే అక్రమదారులకు భయం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు. ఈ క్రమంలోనే ఫోన్? ట్యాపింగ్?పైనా స్పందించిన కవిత, సీఎం రేవంత్?రెడ్డికి సంతోశ్? కుమార్? గూఢచారి అని ఆరోపించారు. తాను ముందు నుంచే చెబుతున్న దెయ్యం అయనే అని విమర్శించారు. అయితే ఫోన్? ట్యాపింగ్ కేసులో సిట్? సంతోశ్?కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలని, ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం తనకు లేదని కవిత వ్యాఖ్యానించారు.?

**ఇది అట్టర్ ఫ్లాప్ టీవీ సీరియల్**

మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎంపీ సంతోశ్ ?కుమార్?కు సిట్? నోటీసులు జారీ చేయడాన్ని బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఖండించారు. కేసు విచారణ ప్రక్రియ మొత్తం ఒక అట్టర్ ఫ్లాప్ టీవీ సీరియల్?ను తలపిస్తోందని ఆయన అన్నారు. ఈ కేసులో బాధ్యులైన ప్రభుత్వ అధికారులను వదిలేసి, కేసుతో సంబంధం లేని ప్రతిపక్ష నాయకులకు వరుసగా విచారణకు పిలవడం రాజకీయ కక్షసాధింపుతో పాటు అటెన్షన్ డైవర్షన్?లో భాగమేనని ఆయన విమర్శించారు.

**ప్రజల దృష్టి మరల్చేందుకు**

సిట్ నోటిసులను రాజకీయ ఆయుధంగా వాడుకోవడం రేవంత్?రెడ్డి ప్రభుత్వంలో సర్వసాధారణమై పోయిందని మాజీమంత్రి హరీశ్?రావు ఆరోపించారు. బొగ్గు కుంభకోణాన్ని బయటపెట్టిన తర్వాత ప్రజల దృష్టి మరల్చేందుకు ముందు తనకు, తర్వాత అదే బొగ్గు కుంభకోణం అంశాన్ని లేవనెత్తిన కేటీఆర్?కు నోటీసులు ఇచ్చారని గుర్తు చేశారు. బొగ్గు కుంభకోణం బయటపడినప్పటి నుంచి జరుగుతున్న ఈ ప్రతీకార, డైవర్షన్ రాజకీయాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని హరీశ్?రావు తెలిపారు.

# ఉద్యానపంటల అభివృద్ధికి ప్రతిపాదనలు

- **10 జిల్లాల్లో 201 క్లస్టర్లు**

**టీ మీడియా ,జనవరి 27 , అమరావతి :**

గ్లోబల్ మార్కెట్ డిమాండ్?కు అనుగుణంగా ఉద్యాన ఉత్పత్తులు పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. దానికి అనుగుణంగా అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. జగన్ ప్రభుత్వం పడగొట్టినవి నిలబెడుతూ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేద్దామని దిశానిర్దేశం చేశారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు.రాష్ట్రంలోని 10 జిల్లాలను ఉద్యాన రంగానికి కేంద్ర బిందువుగా తీర్చిదిద్దేలా సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. పూర్వోదయ, సాస్కీ, రాష్ట్ర ప్రభుత్వ నిధుల వినియోగంలో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, చాలా వరకు ప్రాజెక్టులు పెండింగులో పెట్టిందని మంత్రులు నిమ్మల, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని అలాగే తక్కువ నిధులతో త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులను తొలుత చేపట్టాలని సీఎం తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.




**త్వరితగతిన ఇరిగేషన్ ప్రాజెక్టులు**

గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు-నగరి ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలన్నారు. ఈ దిశగా సుమారు 20కి పైగా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టుల ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టు, అలాగే 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీళ్లు అందించవచ్చని అధికారులు సీఎంకు తెలియజేశారు. సీమ ప్రాజెక్టులతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో కూడా ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లవచ్చన్నారు. అప్పుడు పోలవరం-వంశధార నదుల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టవచ్చని సూచించారు. ఈలోగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని ప్రాధాన్యతల వారీగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

**ఉద్యాన ఉత్పత్తుల్లో రాయలసీమ నంబర్‌వన్**

ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు అపారంగా పెరిగే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. మొత్తం 10 జిల్లాల్లోని 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేలా ప్రతిపాదించినట్టు సీఎంకు తెలిపారు. ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని మూడేళ్లల్లో 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు విస్తరించేలా ప్రణాళికలు చేపట్టినట్టు వివరించారు. రాయలసీమ ప్రాంతం ఉద్యాన ఉత్పత్తుల విషయంలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని, ప్రపంచంలోనే అతిపెద్ద క్లస్టర్?గా రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు.దుబాయికి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి సమావేశంలో వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో రాయలసీమ ప్రాంతం ఉద్యాన రంగంలో అభివృద్ధి చెందడానికి ఆస్కారం మెండుగా కన్పిస్తోందని దీనికి అనుగుణంగా ఎకో సిస్టం అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. దీంట్లో భాగంగా అంతర్జాతీయ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అలాగే స్థానికంగా ఉద్యాన రంగ అభివృద్ధికి అవసరమైన రూరల్ రోడ్ నెట్ వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్ కనెక్టివిటీ, గ్లోబల్ కనెక్టివిటీ వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని సూచించారు. పూర్వోదయ ద్వారా వచ్చే నిధులతో పాటు ఉద్యాన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సాధించాలని స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ తదితర లాజిస్టిక్స్ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

**ప్రాధాన్యతలు ఇలా**

10 జిల్లాల్లో ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలను సమావేశంలో ఖరారు చేశారు. వెలిగొండ, కొరిశపాడు లిఫ్ట్? ఇరిగేషన్? స్కీం, పాలేరు రిజర్వాయర్?, మల్లెమడుగు లిఫ్ట్?-రిజర్వాయర్?, శ్రీ బాలాజీ రిజర్వాయర్?, కుప్పం బ్రాంచ్? కెనాల్? ఈ జాబితాలో ఉన్నాయి. పుంగనూరు బ్రాంచ్? కెనాల్?, మూలపల్లి లిఫ్ట్? ఇరిగేషన్? స్కీం, హంద్రీ-నీవా ప్రధాన కాల్వ పనులు, అట్లూరుపాడు-మెర్లపాక ఎస్ఎస్ఎల్సీ, నీవా బ్రాంచ్ కెనాల్ పనులు, జీడిపల్లి-భైరవానితిప్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రాధాన్యత క్రమంలో పెట్టారు.జీడిపల్లి-అప్పర్? పెన్నార్ ఎత్తిపోతలు, అనంతలో కమ్యూనిటీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్, మడకశిర బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులు, పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం, కడప, కోడూరు వరకు గాలేరు-నగరి సుజల స్రవంతి, అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయనున్నారు. పశ్చిమ కర్నూలుకు నీళ్లిచ్చేలా వేదవతి-అలగనూరు-గాజులదిన్నె ప్రాజెక్టులు, ఏడు జిల్లాల్లో 1011 మైనర్ ఇరిగేషన్ చెరువుల అభివృద్ధి కూడా ప్రాధాన్యత జాబితాలో ఉన్నాయి.

## నో-డ్యూ ఉంటేనే ఎన్నికల్లో పోటీ

- **ఆఫీస్‌ల చుట్టూ నేతల ప్రదక్షిణలు**

**టీ మీడియా, జనవరి 27 , హైదరాబాద్ బ్యూరో:**




తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా జనవరి 30తో ముగియనున్న నామినేషన్ల స్వీకరణ గడవు ముగుస్తుంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగుతుంది. దీంతో ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ముందుగా తమపై ఉన్న ఆస్తి పన్ను, నల్లా బిల్లు తదితర బకాయిలను పూర్తిగా చెల్లిస్తేనే నామినేషన్? దాఖలు చేసే అవకాశం కల్పిస్తారు. ఇప్పటివరకు సాధారణ ప్రజలకే పరిమితమైన పన్ను క్రమశిక్షణ ప్రస్తుతం రాజకీయ నాయకులకూ వర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**సామాన్యులపై కఠినత్వం**

ప్రతి ఆర్థిక సంవత్సరం మార్చి 31లోపు సామాన్య ప్రజలు తమ ఆస్తి పన్నులను గడువులోగా చెల్లించాల్సిందే. ఆలస్యం జరిగితే వడ్డీ, జరిమానాలు తప్పవు. అయితే అదే సమయంలో రాజకీయ నేతలు, బడా వ్యాపారులు మాత్రం ఆస్తి పన్ను చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు తరచూ వినిపిస్తుంటాయి. బిల్? కలెక్టర్లు ఇంటింటికీ వెళ్లినా, "తర్వాత చెల్లిస్తాం" అంటూ కాలయాపన చేయడం పరిపాటిగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.

**వడ్డీ పడుతున్నా పట్టించుకోరా?**

ఆస్తి పన్ను బకాయిలపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి వడ్డీ పడుతున్నా చాలామంది పట్టించుకోవడం లేదు. ఇది మున్సిపల్? ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన నిధులు సకాలంలో రాకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. అయినా రాజకీయ పలుకుబడి ఉన్నవారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకడుగు వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**నో-డ్యూ సర్టిఫికెట్ తప్పనిసరి**

ప్రస్తుతం పరిస్థితి మారింది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి నో-డ్యూ సర్టిఫికెట్? తీసుకోవడం తప్పనిసరి. సంబంధిత పురపాలక సంఘంలో తమపై ఉన్న ఆస్తి పన్ను, నల్లా బిల్లు బకాయిలు పూర్తిగా చెల్లించిన తర్వాతే ఈ సర్టిఫికెట్? జారీ అవుతుంది. దీంతో ఇప్పటివరకు పన్నులను ఎగనామం పెట్టిన రాజకీయ నేతలు ప్రస్తుతం మున్సిపల్? కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

**మున్సిపల్ కార్యాలయాల్లో పెరిగిన రద్దీ**

ఎన్నికల నోటిఫికేషన్? వెలువడిన నాటి నుంచి మున్సిపల్? కార్యాలయాల్లో అసాధారణ రద్దీ నెలకొంది. గతంలో నెలల తరబడి బకాయిలు చెల్లించని వారు ఒక్కసారిగా మొత్తం చెల్లించేందుకు ముందుకు వస్తున్నారు. ఇది మున్సిపాలిటీలకు తాత్కాలికంగా అయినా ఆదాయాన్ని పెంచుతోంది. అధికారులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పెండింగ్? బకాయిల వసూళ్లపై దృష్టి సారిస్తున్నారు.

## పోతగానిని అభినందించిన దయాకర్‌రెడ్డి

- **అవార్డు గ్రహీత పోతగాని రమణ కుమార్**

**టీ మీడియా, జనవరి 27, ఖమ్మం :**




77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అవార్డు వచ్చిన సందర్భంగా ఖమ్మం విజయ పాల కేంద్రంలో కంప్యూటర్ ఆపరేటర్ 17 సంవత్సరాలుగా పని చేస్తున్న పోతగాని రమణకుమార్‌ను అభినందించడం జరిగినది. ఖమ్మం జిల్లా ఐ య టి యు సి అధ్యక్షులు కొత్త సీతారాములు నరాల నరేష్ నాయుడు పమ్మీ వెంకటేశ్వర్లు, సంగయ్య భద్రం, ఫజల్, వీసరి అంజయ్య తదితరులు అభినందనలు తెలిపారు.



## గోదాముల్లో అగ్నిప్రమాదం

**ఎనిమిది మంది మృతి**

**టీ మీడియా, జనవరి 27 ,కోల్‌కతా:** దక్షిణ 24 పరగణాల జిల్లాలోని ఒక గిడ్డంగిలో జరిగిన అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది మరణించగా, ప్రాథమిక విచారణలో ఆ యూనిట్లలో కనీస భద్రతా ఏర్పాట్లు లేవని తేలిందని పశ్చిమ బెంగాల్ అగ్నిమాపక సేవల శాఖ మంత్రి సుజిత్ బోస్ మంగళవారం తెలిపారు. సోమవారం తెల్లవారుజామున రెండు గిడ్డంగులలో మంటలు చెలరేగిన ప్రదేశాన్ని పరిశీలించిన బోస్, ఈ ఘటనకు సంబంధించి పోలీసు కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ జరుపుతామని తెలిపారు. నేను డైరెక్టర్ జనరల్ (అగ్నిమాపక సేవలు)తో మాట్లాడాను. అక్కడ అగ్నిమాపక వ్యవస్థ అందుబాటులో లేదు. అగ్ని ప్రమాద తనిఖీ జరిగిందా లేదా అనేది కూడా మనం చూడాలి. ఒక ఫోరెన్సిక్ బృందం సంఘటనా స్థలాన్ని సందర్శిస్తుంది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి, పూర్తి స్థాయి విచారణ చేపడతాం," అని మంత్రి విలేకరులతో అన్నారు. ఏడు గంటల పాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేశారు. మృతులంతా గోదాములోని కార్మికులని పోలీసులు గుర్తించారు.

# మరో రోజులో బడ్జెట్ సెషన్

- **ఎజెండా ఇంకెప్పుడు ..?**
- **కేంద్రాన్ని నిలదీసిన కాంగ్రెస్**

**టీ మీడియా ,జనవరి 27 , ఢిల్లీ బ్యూరో :**



పార్లమెంట్? బడ్జెట్? సమావేశాలకు ముందు ప్రభుత్వం శాసన అజెండాను మంగళవారానికి కూడా అధికారికంగా విడుదల చేయకపోవడంపై కాంగ్రెస్? పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. బడ్జెట్? సమావేశాల ముందు నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో ఆ అంశాన్ని కాంగ్రెస్? నాయకులు లేవనెత్తారు. ప్రజాస్వామ్య పరంగా ఎంతో కీలకమైన సమావేశాల ముందు చర్చించాల్సిన బిల్లులు, ప్రతిపాదనలు ఏమిటన్నది స్పష్టంగా చెప్పకపోవడం ప్రభుత్వ వైఫల్యమేనని కాంగ్రెస్? ఆరోపించింది.

**పార్లమెంట్ పనితీరుపై ప్రతికూల ప్రభావం**

అఖిలపక్ష సమావేశానికి ఈసారి రక్షణ శాఖ మంత్రి రాజ్?నాథ్? సింగ్? అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు పాల్గొని సమావేశాల నిర్వహణ, కీలక అంశాలపై చర్చించారు. కాంగ్రెస్? సహా పలువురు ప్రతిపక్ష నేతలు, శాసన అజెండాను ముందుగానే అందజేస్తే, సమావేశాల్లో నిర్మాణాత్మకంగా చర్చలకు సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కానీ చివరి నిమిషంలో అజెండా ఇస్తే, సరైన అధ్యయనం లేకుండా చర్చలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇది పార్లమెంట్? పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

**పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం!**

సమావేశం అనంతరం కాంగ్రెస్? భా నాయకుడు కె. సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, శాసన అజెండా లేకుండా అఖిలపక్ష సమావేశం నిర్వహించడం అర్థరహితమని వ్యాఖ్యానించారు. "బడ్జెట్? సమావేశాల్లో ఏయే బిల్లులు ప్రవేశపెట్టబోతున్నారు? ఏ అంశాలపై చర్చ జరగనుంది? అన్న విషయాలు ఇప్పటికీ తెలియజేయలేదు. ఇది పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం" అని ఆయన విమర్శించారు.

**ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ప్రణాళికలపై విస్తృత చర్చ**

అయితే సమావేశానికి హాజరైన కేంద్ర మంత్రులు ఆ విమర్శలను తోసిపుచ్చారు. శాసన అజెండాను త్వరలోనే అన్ని పార్టీలకు పంపిస్తామని హామీ ఇచ్చారు. మొదటి దశ సమావేశాల్లో ప్రధానంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై చర్చ, కేంద్ర బడ్జెట్?పై సమగ్ర చర్చ ఉంటుందని తెలిపారు. బడ్జెట్? సమావేశాల్లో ప్రధానంగా దేశ ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ప్రణాళికలపై విస్తృత చర్చ జరగనుందని తెలిపింది. శాసన అజెండా సిద్ధమవుతోందని, త్వరలోనే అన్ని పార్టీలకు పంపిస్తామని కేంద్ర మంత్రులు స్పష్టం చేశారు.

**బడ్జెట్ సమావేశాలు ఎప్పటి వరకు?**

బడ్జెట్? సమావేశాల తొలి దశ బుధవారం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్?సభ, రాజ్యసభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై చర్చ జరగనుంది. అలాగే ఫిబ్రవరి 1వ తేదీన, ఆదివారం రోజున కేంద్ర ఆర్థిక మంత్రి 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్?ను ప్రవేశపెట్టనున్నారు. ఫిబ్రవరి 13వ తేదీ వరకు కొనసాగనున్న తొలి దశలో ప్రధానంగా బడ్జెట్?పై చర్చలు, ధన్యవాదాల తీర్మానం ఆమోదం ప్రధాన అజెండాగా ఉంటాయి. అనంతరం కొద్దిరోజుల విరామం తర్వాత మార్చి 9న మళ్లీ పార్లమెంట్? సమావేశాలు ప్రారంభమవుతాయి. ఏప్రిల్? 2వ తేదీతో బడ్జెట్? సమావేశాలు ముగియనున్నాయి.

**స్థానిక భాషల్లోకి అనువాదం**

మరోవైపు, జనవరి 28 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను స్థానిక భాషల్లోకి అనువదించనున్నామని ఇటీవల లోక్?సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. పార్లమెంటు కార్యకలాపాలు జరుగుతున్న సమయంలోనే సమాంతరంగా 22 భారతీయ భాషల్లోకి అనువాదం జరుగుతుందని చెప్పారు. ఇక నుంచి సభ్యులు తమ సొంతభాషలో మాట్లాడేందుకు వెసులుబాటు ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం 10 భాషల్లో కసరత్తు కొలిక్కివచ్చిందని, మిగిలిన వాటిపై పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఏఐ ఆధారిత సేవలతో పార్లమెంటు దస్త్రాలను 22 భాషల్లో అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. సభా గౌరవ మర్యాదలకు భంగం కలిగించే సభ్యులపై నిబంధనకు అనుగుణంగా చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణలో పురపాలికల ఎన్నికలు

- **116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికలు**

**టీ మీడియా, జనవరి 27 , హైదరాబాద్ బ్యూరో:**




తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సందడి ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని 7 కార్పొరేషన్లు, 414 డివిజన్లు, 116 మున్సిపాల్టీలు 2,582 వార్డుల్లో ఫిబ్రవరి 11వ తేదీన ఎన్నికల పోలింగ్ జరగనుందని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాల్టీల వివరాలు చూద్దాం.

**మున్సిపల్ కార్పొరేషన్లు - వార్డుల సంఖ్య-**

కరీంనగర్ (66),మంచిర్యాల (60),,రామగుండం (60),నిజామాబాద్ (60),మహబూబ్ నగర్ (60),భద్రాద్రి కొత్తగూడెం(60),నల్గొండ (48),

**మున్సిపాలిటీలు :-**

వరంగల్:నర్సంపేట (30),వర్ధన్నపేట (12).జనగామ:జనగామ (30), స్టేషన్ ఘన్?పూర్ (18).పరకాల (22). మహబూబాబాద్:డోర్నకల్ (15),కేసముద్రం (16),మహబూబాబాద్ (36),మరిపెడ (15),తొర్రూర్ (16). భూపాలపల్లి (30).ములుగు(20).రాజన్న సిరిసిల్ల:సిరిసిల్ల (39),వేములవాడ (28).కరీంనగర్:చొప్పదండి (14), హుజూరాబాద్ (30),జమ్మికుంట (30).జగిత్యాల:ధర్మపురి (15),జగిత్యాల (50),కోరుట్ల (33),మెట్?పల్లి (26), రాయికల్ (12).పెద్దపల్లి:మంథని(13),పెద్దపల్లి (36),సుల్తానాబాద్ (15).ఖమ్మం:ఏదులాపురం (32),కల్లూరు (20), మధిర(22),సత్తుపల్లి(23),వైరా(20),భద్రాద్రికొత్తగూడెం:అశ్వారావుపేట(22),ఇల్లెందు(24).ఆదిలాబాద్ఆదిలాబాద్(49).నిర్మల్:భైంసా(26),ఖానాపూర్ (12),నిర్మల్ (42).కుమురం భీం ఆసిఫాబాద్:ఆసిఫాబాద్ (20),కాగజ్ నగర్ (30).మంచిర్యాల:బెల్లంపల్లి (34),చెన్నూరు (18),క్యాతనపల్లి (22),లక్షెట్టిపేట (15).రంగారెడ్డి:ఆమనగల్ (15),చేవేళ్ల (18),ఇబ్రహీంపట్నం (24),మొయినాబాద్ (26),షాద్నగర్ (28).శంకర్?పల్లి (15).మేడ్చల్ - మల్కాజిగిరి: అలియాబాద్ (20),మూడుచింతలపల్లి (24),ఎల్లంపేట (24).వికారాబాద్:కొడంగల్ (12),పరిగి (18),తాండూర్ (36), వికారాబాద్ (34).నిజామాబాద్:ఆర్మూర్ (36),భీమ్?ఘల్ (12),బోధన్ (38).కామారెడ్డి:బాన్సువాడ (19),బిచ్కుంద (12), కామారెడ్డి (49),ఎల్లారెడ్డి (12).యాదాద్రి భువనగిరి:ఆలేరు(12),భువనగిరి (35),చౌటుప్పల్ (20),మోత్కూరు (12), పోచంపల్లి (13),యాదగిరిగుట్ట (12).సూర్యాపేట:హుజూర్ నగర్ (28),కోదాడ(35),నేరేడుచర్ల (15),సూర్యాపేట (48), తిరుమలగిరి (15).నల్గొండ:చండూరు (10),చిట్యాల (12),దేవరకొండ (20),హాలియా (12),మిర్యాలగూడ (48), నల్గొండ (12).సిద్దిపేట:చేర్యాల (12).దుబ్బాక (20).గజ్వేల్ (20).హుస్నాబాద్ (20).సంగారెడ్డి:అందోలు - జోగిపేట (20),గడ్డపోతారం (18),గుమ్మడిదల (22),ఇంద్రేశం (18),ఇస్నాపూర్ (26),జిన్నారం (20),కొహిర్ (16),నారాయణ్ ఖేడ్ (15),సదాశివ పేట్ (26),సంగారెడ్డి (38),జహీరాబాద్ (37).మెదక్:మెదక్ (32),నర్సాపూర్ (15),రామాయంపేట (12),తూప్రాన్ (16).మహబూబ్ నగర్:భూత్పూర్ (10)దేవరకద్ర (12).నారాయణపేట:కోస్గి(16),మద్దూరు(16), మక్తల్(16),నారాయణపేట (24),జోగులాంబ గద్వాల్,అలంపూర్ (10),గద్వాల్ (37),అయిజ (20),వడ్డేపల్లి (10). వనపర్తి:అమరచింత (10),ఆత్మకూరు (10),కొత్తకోట (15),పెబ్బేరు(12),వనపర్తి(33),నాగర్? కర్నూలు:కల్వకుర్తి (22), కొల్లాపూర్ (19),నాగర్? కర్నూలు (24).

**వివిధ వర్గాలకు రిజర్వేషన్ స్థానాలు :**

బీసీ జనరల్?- 463,బీసీ మహిళలు- 391,ఎస్సీ జనరల్?- 254,ఎస్సీ మహిళలు- 190,ఎస్టీ జనరల్?- 147,ఎస్టీ మహిళలు- 40,జనరల్? వార్డులు- 647.జనరల్? మహిళ వార్డులు- 864.ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ : ఇవాళ ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై అన్నీ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదేవి, డీజీపీ శివధర్?రెడ్డి, అదనపు డీజీపీ మహేశ్? భగవత్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆమె అధికారులందరికీ ఎన్నికల కోడ్ అమలు, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.మారిన వార్డుల రిజర్వేషన్లు : మున్సిపాలిటీల్లో వార్డు రిజర్వేషన్లకు రొటేషన్? విధానాన్ని అనుసరించడం ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహులకు వివిధ పార్టీల నాయకులకు కొత్త చిక్కులు తెచ్చిపెట్టింది. ఉదాహరణకు చూస్తే జనగామ మున్సిపల్? ఛైర్?పర్సన్ పీఠం గత ఎన్నికల్లో జనరల్? మహిళకు కేటాయించగా, ఈ దఫా బీసీ జనరల్?కు మారింది. 30 వార్డుల్లో గతంలో ఎస్టీకి కేటాయించిన వార్డులు ప్రస్తుతం ఎస్సీ వార్డులగా రోటేషన్ మారింది. రిజర్వ్?డ్? ఉన్న వార్డులు జనరల్? కోటాలో వెళ్లిపోయాయి. 1 నుంచి 12 వార్డుల్లో ఎక్కడ అన్? రిజర్వ్?డ్? కేటగిరీకి దక్కనేలేదు. గతంలో ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలు అధికంగా ఉన్న వార్డులు ఈసారి జనరల్?కు మారాయి. 27వ వార్డు తప్ప అన్ని వార్డుల్లోనూ సమూల మార్పులు జరిగాయి.

## ఘోర రోడ్డు ప్రమాదం: నలుగురు మృతి




**టీ మీడియా, జనవరి 27 ,చైబాసా:**

జార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోవారు ప్రయాణిస్తున్న బైకును ఒక ట్రక్కును ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు మరణించారని పోలీసులు మంగళవారం తెలిపారు. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కారైకేలా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఒకే మోటార్?సైకిల్?పై ప్రయాణిస్తున్న ఆ యువకులు ట్రక్కును ఓవర్?టేక్ చేయడానికి ప్రయత్నించి, దానిని ఢీకొని రోడ్డుపై పడిపోయారని ఒక పోలీసు అధికారి తెలిపారు. ఆ నలుగురూ సంఘటనా స్థలంలోనే మరణించారు. వారిని చైబాసా సదర్?కు చెందిన ఆకాష్ కుడాడా (19), సుందర్?నగర్ (జంషెడ్?పూర్)కు చెందిన అర్జున్ టుడ్డు (22), సెరైకెలా-ఖర్సవాన్ జిల్లాలోని కుచాయ్?కు చెందిన ఆకాష్ గోపే (19), రవి బిరులి (20)గా గుర్తించారు. మృతదేహాలకు పోస్ట్?మార్టం పరీక్ష నిర్వహించబడుతుంది," అని కరైకెలా పోలీస్ స్టేషన్ అధికారి ప్యారే హసన్ తెలిపారు.